క్లుప్తంగా

పిల్లల చదువుపై దృష్టి సారించాలి

ఇంద్రవెల్లి: పిల్లల చదువుపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని ఓఎస్డీ రాములునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కేస్లాపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపటేల్ మెస్రం వెంకట్‌రావ్, గ్రామ పెద్దలు ఆయనను సన్మానించారు. యువత చేడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇప్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సై సునీల్, ఆదివాసీ పెద్దలు తుమ్రం జుగాదిరావ్, మెస్రం ధర్ము, మెస్రం నాగ్‌నాథ్, కోట్నాక్ కోసేరావ్, పెందోర్ గణేశ్, తొడసం సాగర్ పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

బోథ్: ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సొనాలలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేస్తామన్నారు. సర్పంచ్ చెట్లపెల్లి సదానందం, వైద్యులు నవీన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సభకు తరలిన నాయకులు

ఎదులాపురం: సీపీఎం జనచైతన్య యాత్ర ముగింపు బహిరంగ సభ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ నిర్వహిస్తుండగా జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం తరలివెళ్లారు. నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూసం సచిన్, అన్నమొల్ల కిరణ్, బొజ్జ ఆశన్న, ముకినేపల్లి గంగన్న, సురేందర్, బైరి సోమేష్, లలిత, పొచ్చక్క, శకుంతల, పోసాని, సునీత, విష్ణు, ఆత్రం నగేశ్, సక్కు, స్వామి, వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా అశోక చక్రవర్తి జయంతి

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలో సామ్రాట్ అశోక చక్రవర్తి జయంతిని అంబేద్కర్ సంఘం నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల ప్రధాన కార్యదర్శి రమేశ్ మాట్లాడుతూ.. కళింగ యుద్ధం తర్వాత, అశోకుడు యుద్ధాలకు స్వస్తి చెప్పి, బౌద్ధిజంలో చేరి గొప్ప పరిపాలన అందించారని కొనియాడారు. కార్యక్రమంలో జాతీయ బౌద్ధ మహాసభ బోథ్ మండల అధ్యక్షుడు అమృత్ రావు పాటిల్, ప్రధాన కార్యదర్శి సోమన్న, సమతా సైనిక్ దళ్ సభ్యులు, పంచాక్షరి, భీమ్ ఆర్మీ సభ్యులు మహేశ్, రాజారాం, రాజు, అశోక్, సదానందం పాల్గొన్నారు

ఉద్యోగుల నిరసన

ఎదులాపురం: ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం ఆదిలాబాద్ శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో బుధవారం జిల్లా కేంద్రంలోని బీమా కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద చేపడుతున్న ధర్నాకు మద్దతుగా నిరసన చేపట్టారు. శాఖ కార్యదర్శి దౌలత్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ బీమా రంగ పెన్షనర్లకు కూడా 15 శాతం నుంచి 30 శాతం వరకు పెంచాలన్నారు. నషీర్, శ్రీరాం, ఫహీమ్ సిద్ధిక్, చంద్రశేఖర్, రాజేంద్రప్రసాద్, సుమంత్, నీలానంద్, జగదీష్, శ్రీనాథ్ చౌదరి, సాయి కృష్ణ పాల్గొన్నారు.

పల్లకి ఊరేగింపు


పల్లకి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

ఇచ్చోడ: మండల కేంద్రంలో బుధవారం హనుమాన్ దీక్షాపరుల పల్లకిని ఊరేగించారు. శ్రీరామనవమి సందర్భంగా ఉదయం 9 గంటలకు జైశ్రీరాం గోశాల నుంచి ప్రారంభమైన పల్లకి సేవ మండల కేంద్రంలో రెడ్డికాలనీ, ఎస్సీకాలనీ, మెన్‌రోడ్డు, హన్మాన్‌సాయి ఆలయం, నవయుగ కాలనీ, మజీద్ గల్లి, సోనార్ గల్లీల మీదుగా విఠల్‌రెడ్డి గార్డెన్ వరకు సాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. జామ మసీద్ వద్ద భారీకేడ్లు ఏర్పాటు చేశారు.

సీవీ రామన్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

బోథ్: సీవీ రామన్ ప్రతిభా పరీక్షల్లో మండల కేంద్రంలోని వేదం పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మూడో తరగతి విద్యార్థిని లౌకిక జిల్లా ప్రథమ ర్యాంకు, నిహాంత్ రెడ్డికి రెండో ర్యాంకు, నాల్గో తరగతికి చెందిన పి. సెహరిరెడ్డి జిల్లా ప్రథమ ర్యాంకు, ఐదో తరగతికి చెందిన పి.నర్సింహాకు జిల్లా ప్రథమ ర్యాంకు, ఆరో తరగతి చెందిన సీహెచ్ రిశ్విక జిల్లా ప్రథమ ర్యాంకు, ఏడో తరగతికి చెందిన రిషిత్ జిల్లా ప్రథమ ర్యాంకు సాధించారు. వీరికి ఏప్రిల్ 16న రవీంద్రభారతి ఆడిటోరియంలో అవార్డు ప్రధానోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు.

పశువుల పేడతో ప్రయోజనాలు

- భూసారం పెంపు
- తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు


పశువుల పేడను పొలంలో వేస్తున్న రైతు

నేరడిగొండ: వ్యవసాయంలో రసాయన ఎరువుల వినియోగం పెరిగిపోవడంతో నేలలోని పోషకాల నిల్వల్లో సమతూల్యం లోపించి ఉత్పాదక శక్తి తగ్గుతోంది. చీడపీడలు ఆశించిడం, సూక్ష్మ పోషకాల లోపాలతో దిగుబడులు తగ్గుతున్నాయి. ఈ సమస్యను అధిగమించాలంటే సేంద్రియ పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయాధికారి బిర్రు భాస్కర్ సూచిస్తున్నారు.

సేంద్రియ ఎరువులతో..

పశువులు, మేకలు, గొర్రెల పేడ పంటల సాగుకు ఎంతగానో ఉపయోగపడుతాయి. ఇది సేంద్రియ ఎరువుతో సమానం. దీన్ని దుక్కులు దున్నడానికి ముందే పంట భూముల్లో వేసి దున్నితే చాలా మంచిది. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడానికి వీలవుతోంది. దుక్కులు దున్నిన తర్వాత పశువుల పేడ మొత్తం భూమిలోకి వెళ్లి పంట దిగుబడిని పెంచడానికి దోహదపడుతుంది. పంట ఎదుగుదల, మొక్కలు బలంగా ఉండేందుకు పశువుల పేడ ఉపయోగపడుతుంది. ఒక ఎకరానికి నాలుగు నుంచి ఐదు ట్రాక్టర్ల పశువుల పేడను వినియోగించాలి.

భూసారం పదిలం..

సాధారణంగా రైతులు వేసవిలో పశువుల ఎరువును వ్యవసాయ పొలాలకు తరలిస్తుంటారు. అదే సమయంలో ఎండలు ఎక్కువగా ఉంటాయి. అధిక ఎండల కారణంగా పొలంలో వెదజల్లితే వాటిలోని పోషకాలు ఆవిరి అవుతాయి. కాబట్టి పశువుల పేడను పొలంలో కుప్పలుగా పోసుకోవాలి. భూమిలో తగు తేమ ఉన్న సమయంలోనే వెదజల్లి వెంటనే దుక్కిలో కలియదున్నాలి. దీనివలన భూసారం పెరుగుతుంది. భూమి గుల్లబారడానికి తోడ్పడుతుంది. సహజసిద్ధమైన లవణాలు అందుతాయి. నేలలోని ఆమ్లత్వం, క్షారత్వం, నీటిని నిల్వ ఉంచే గుణాన్ని అదుపు చేసి పోషకాలను మొక్కలకు అందేవిధంగా సహాయ పడుతాయి. దీంతో రైతులు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించవచ్చు.

ఇలా దుక్కి దున్నాలి

దుక్కిని ఎలా పడితే అలా దున్నడం వల్ల సాగు చేసే పంటలకు నష్టం వాటిల్లుతుంది. రైతులు వేసవికాలంలో మెట్ట భూములను వానాకాలం సీజన్ కోసం సన్నద్ధం చేస్తుంటారు. మెట్ట ప్రాంతాల్లో భూమి వాలుకు అడ్డంగా దుక్కి చేయాలి. ఎందుకంటే వేసవిలో వచ్చే అధిక వర్షాలకు ఎంతో సారవంతమైన మట్టి నీటి వరదకు వాలు ప్రాంతంలో కొట్టుకుపోతుంది. వాలుకు అడ్డంగా దుక్కి దున్నితే నీటి ప్రవాహ తగ్గి మట్టి కొట్టుకుపోకుండా ఉంటుంది.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న ఎస్సై లాల్‌సింగ్ నాయక్

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని షీటీం ఇన్‌చార్జి సునీత అన్నారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని రూరల్ కేజీబీవీలో ఉమెన్స్ సెఫ్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే 100కు డయల్ చేయాలన్నారు. బాల్య వివాహాలు, వరకట్న దురాచారం, మానవ అక్రమరవాణా, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో జయశ్రీ, సెక్టోరియల్ అధికారి ఉదయశ్రీ, ప్రత్యేకాధికారి కవిత పాల్గొన్నారు.

తాంసి: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై లాల్‌సింగ్ నాయక్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఆధార్, పాన్‌కార్డ్ నంబర్ అడిగితే చెప్పొవద్దన్నారు. ఏమైనా సమస్య ఉంటే బ్యాంకు వెళ్లి నిర్ధారించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై కేశవ్, స్వామి, సర్పంచ్ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ సైనిక్ స్కూల్‌కు జిల్లా విద్యార్థి ఎంపిక

ఆదిలాబాద్‌టౌన్: జాతీయ సైనిక స్కూల్‌లో ప్రవేశానికి జిల్లా విద్యార్థి ఎంపికయ్యాడు. ఆదిలాబాద్ పట్టణం అమరావతి కాలనీకి చెందిన జాదవ్ రవీందర్, కమల దంపతుల కుమారుడు విశ్వజీత్ జాతీయస్థాయి సైనిక్ స్కూల్ ప్రవేశానికి రాత పరీక్ష, ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్‌లో విజయం సాధించాడు. ఏప్రిల్ 17లోగా హిమాచల్‌ప్రదేశ్ సిమ్లా సైనిక్ స్కూల్‌లో రిపోర్టు చేయాలని లేఖ అందినట్లు తల్లిదండ్రులు తెలిపారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం


మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీవో వినూత్న

ఇంద్రవెల్లి: చిరుధాన్యలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సీడీపీవో వినూత్న అన్నారు. బుధవారం మండలంలోని వడగామ్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళ సమాఖ్య సభ్యులతో సమావేశం నిర్వహించారు. చిరుధాన్యాలలో పిండి పదార్థంతో పాటు ప్రోటీన్లు, క్యాల్షియం, సూక్ష్మ పోషకాలు అధికంగా ఉంటాయన్నారు. గర్భిణులు, బాలింతలు అధికంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ జంగుబాయి, కోఆర్డినేటర్ పురుషోత్తం, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: పోషక విలువలతో కూడిన చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసీడీఎస్ సీడీపీవో వనజ అన్నారు. పోషణ పక్షోత్సవాలలో భాగంగా బుధవారం సుందరయ్యనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా నిర్వహించారు. చిరుధాన్యాలు, పోషక విలువలు, పోషణ పక్షోత్సవాలపై గర్భిణులకు, చిన్నారులకు అవగాహన కల్పించారు. పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకునేలా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ షర్మా, కౌన్సిలర్ సంగీత, డాక్టర్ ఇస్మాయిల్, ఏఎన్ఎం తులసి పాల్గొన్నారు.

బేల: మండల కేంద్రంలోని కేజీబీవీలో బుధవారం కిశోర బాలికలకు చిరుధాన్యాలతో అవగాహన కల్పించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు సుజాత, అన్నపూర్ణ, ప్రత్యేకాధికారి గేడాం నవీన, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి


పనులు పరిశీలిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

ఆదిలాబాద్‌రూరల్: అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా గడువులోగా పూర్తి చేయాలని ఎంపీపీ దర్శనాల సంగీత, జెడ్పీటీసీ నల్ల వనితలు అన్నారు. మావల మండలంలోని బట్టి సావర్‌గాం పరిధిలోని దుబ్బాగూడలో కొనసాగుతున్న సీసీ రోడ్డు, డ్రెయినేజీ పనులను బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పల్లెలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాగం గంగమ్మ, నల్ల రాజేశ్వర్, ఏవన్, గోవర్ధన్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండలంలోని ఎత్మసూర్‌నగర్‌లో చేపడుతున్న సీసీరోడ్డు పనులను నాణ్యతగా చేపట్టాలని ఉట్నూర్ ఎంపీపీ జైవంతరావు అన్నారు. బుధవారం రోడ్డు పనులను పరిశీలించారు. నాణ్యత లోపించకుండా సదరు కాంట్రాక్టర్ చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

పశువుల సంత, దినసంతకు వేలం

ఇచ్చోడ: ఇచ్చోడ పంచాయతీ పరిధిలోని వివిధ సంతలకు బుధవారం వేలం పాట నిర్వహించారు. మేకల సంతను రూ.14 లక్షలకు, పశువుల సంత రూ.8లక్షల 13 వేలకు, దినసంత రూ.7 లక్షల 20 వేలకు వ్యాపారులు దక్కించుకున్నారు. వారసంతతో పాటు 7 అద్దె గదులకు టెండర్లు రాకపోవడంతో ఈనెల 31న మరోసారి టెండర్ వేయనున్నట్లు ఈఓ సూర్యప్రకాష్ తెలిపారు. ఇందులో సర్పంచ్ సునీత, ఉప సర్పంచ్ లోక శిరీష్ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బోథ్: బోథ్ తైబజార్ వేలాన్ని సర్పంచ్ సురేందర్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. గోవింద్, రాములు, దత్తాత్రేయలు వేలంలో పాల్గొన్నారు. ఉత్కంఠగా సాగిన వేలంలో గోవింద్ రూ. 6,10,500లకు పాడి తైబజార్‌ను దక్కించుకున్నాడు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజయ్య, కట్ట భూమేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

తైబజార్ వేలం వాయిదా

గుడిహత్నూర్: మండల కేంద్రంలో ప్రతీ శుక్రవారం నిర్వహించే వారసంతకు బుధవారం నిర్వహించే వేలం వాయిదా వేసినట్లు సర్పంచ్ జాదవ్ సునీతారమేశ్ తెలిపారు. ఆశించిన స్థాయిలో వ్యాపారులు పాల్గొనక పోవడంతో వాయిదా వేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 1న వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు.

రేపు తైబజార్ వేలం

నార్నూర్: తైబజార్ వేలంను ఈనెల 31న మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్ తెలిపారు. పాల్గొనే వారు రూ.50 వేలు ముందుగా డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. తైబజార్ దక్కించుకున్న వారు 75శాతం డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

ఇంద్రవెల్లి: మన ఊరు.. మన బడి అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని విద్యాశాఖ జిల్లా సెక్టోరియల్ అధికారి నారాయణ అన్నారు. బుధవారం మండలంలోని ఏమాయికుంట, ఇంద్రవెల్లి, హర్కపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. పంచాయతీరాజ్ జేఈ లింగన్న, సర్పంచ్‌లు జాదవ్ లక్ష్మణ్, కుడే కైలాస్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

ఆదిలాబాద్‌టౌన్: ఆర్యవైశ్య సంఘం, మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. పలువురికి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఆయుష్ వైద్యురాలు శ్రీవాణి, డాక్టర్ శ్రీకాంత్, ఆర్యవైశ్య సంఘం, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు కొత్తవార్ రాజేశ్వర్, సంజయ్ బజెట్టివార్, రాజు, సంతోష్, గజానంద్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జెడ్పీటీసీ



నృత్యం చేస్తున్న విద్యార్థులు

తాంసి: మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏటీడీవో నిహారిక, జెడ్పీటీసీ రాజు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ప్రభాకర్, సర్పంచ్ కృష్ణ, వార్డెన్ స్వప్న, హెచ్ఎం ప్రేమ్‌దాస్, రాజు, హర్షవర్ధన్ రెడ్డి, విలాస్, గంగయ్య పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

తలమడుగు: పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఖోడద్ పాఠశాల హెచ్ఎం కృష్ణకుమారి, సర్పంచ్ ఆనంద్ అన్నారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుకుమార్, కిరణ్, మమత, తదితరులు పాల్గొన్నారు

బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. అధ్యక్ష పదవికి ఎన్నాల నగేశ్, ఎండీ గౌస్ పోటీపడ్డారు. నగేశ్, 77 ఓట్లు, గౌస్‌కు 68 ఓట్లు వచ్చాయి. దీంతో ఎన్నాల నగేశ్ 8 ఓట్ల అధిక్యంతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు అశోక్ రెడ్డి, వెంకట్, వినోద్ రెడ్డిలు ప్రకటించారు. ఉపాధ్యడిగా చంద్రకాంత్ చౌదరి గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా ఠాకూర్ చందుసింగ్, క్రీడల కార్యదర్శిగా రవీందర్, కోశాధికారిగా రమణయ్య, సంయుక్త కార్యదర్శిగా బొల్లారం సుధీర్, లైబ్రరీ కార్యదర్శి ఘన్‌శ్యాంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అటెన్షన్ ప్లీజ్.. రోడ్డు నిర్మించేదెప్పుడో?



బజార్‌హత్నూర్: మండలంలోని గిరిజాయి, ఉమర్ద, ఇంద్రనగర్, బద్దునాయక్‌తండా గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక ఆదివాసీలు ఇబ్బంది పడుతున్నారు. అడవి మార్గంలో రాళ్ల మధ్యలో ప్రయాణం చేయడం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

- సంబంధిత అధికారి: నర్సింగ్, పీఆర్ జేఈ, ఫోన్: 96763 43109

రుణమాఫీ చేసే ఎన్నికలకు వెళ్తాం

- బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

తాంసి: గత ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.లక్ష రుణమాఫీ చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. బుధవారం భీంపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. త్వరలోనే ప్రతీ నియోజవర్గానికి 3 వేల ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. భీంపూర్ మండల వాసుల రోడ్డు కష్టాలను తీర్చడానికి రూ.53 కోట్లతో జందాపూర్ నుంచి గుబిడి వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. అనంతరం భీంపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుధాకర్, ఎంపీపీ సంతోశ్, మొట్టె కిరణ్, వైస్ ఎంపీపీ లస్మన్న, నాగయ్య, అనిల్, లింబాజీ, రాజన్న పాల్గొన్నారు.

బియ్యం పంపిణీలో ఇబ్బంది లేకుండా చూడాలి


స్టాక్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో రాథోడ్ రాజేశ్వర్

జైనథ్: పీడీఎస్ బియ్యం పంపిణీలో ఇబ్బంది లేకుండా చూడాలని ఆర్డీవో రాథోడ్ రాజేశ్వర్ అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని ఎంఎల్ఎస్ పాయింట్ గోదాంను తనిఖీ చేశారు. స్టాక్, డిస్ట్రిబ్యూషన్ రిజిస్టర్‌లను పరిశీలించారు. గోదాంలో నిల్వ ఉన్న బియ్యాన్ని పరిశీలించారు. అనంతరం తహసీల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయాలను తనిఖీ చేశారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, ధరణి రిపోర్టులను సకాలంలో పంపించాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ రాఘవేంద్ర రావు, ఆర్ఐ నితిన్, అధికారులు, తదితరులు ఉన్నారు.

దళితబస్తీతో జీవన ప్రమాణాలు మెరుగు


లబ్ధిదారులతో మాట్లాడుతున్న ప్రొఫెసర్ సుస్మిత

ఇచ్చోడ: దళితబస్తీ పథకం దళితుల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయని దళితబస్తీ జీవన ప్రమాణాల అధ్యయన ప్రొఫెసర్ సుస్మిత అన్నారు. బుధవారం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్‌తో కలిసి ముఖరా(కె)లో దళిత బస్తీ లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం పంపిణీ చేసిన మూడు ఎకరాల భూమితో లబ్ధిదారులు చేస్తున్న సాగు వివరాలు, దిగుబడిని అడిగి తెలుసుకున్నారు. బోరుబావులు మంజూరు చేసి విద్యుత్ సరఫరా ఇవ్వడంతో మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలను వంద శాతం అమలు చేస్తున్న సర్పంచ్ గాడ్గే మీనాక్షిని ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గాడ్గే సుభాష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పరీక్ష ప్యాడ్లు పంపిణీ

ఇచ్చోడ: మండలంలోని నర్సాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త నిమ్మల సంతోష్‌రెడ్డి పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ప్రతీ విద్యార్థి కష్టపడి చదువుకోవాలన్నారు.

బేల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బుధవారం పాయల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్స్ అందజేశారు. హెచ్ఎం కోల నర్సింలు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు తాక్రే మురళీధర్, దత్తా నిక్కమ్, ధర్నే జీవన్, మాడవార్ హరిష్, మనోజ్, ఓంప్రకాష్ పాల్గొన్నారు.

జైనథ్: మండలంలోని కాన్పమేడిగూడ(ఆర్) జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిప్యూటీ తహసీల్దార్ బోయిని రాంచందర్ బుధవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యవాన్ చిక్టే, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

నార్నూర్: మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర ఆలయ అభివృద్ధికి సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్ రూ.లక్ష విరాళం అందజేశారు. విగ్రహ ప్రతిష్టాపన కోసం తనవంతు సాయంగా అందజేశామన్నారు. ఇందులో ఆలయ కమిటీ సభ్యులు చౌహాన్ యశ్వంత్ రావ్, బిక్కు చౌహాన్, ఉప సర్పంచ్ మహేందర్ పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

కైలాస్‌నగర్: టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చౌక్‌లో గల ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు ఎండి.రఫీక్, అల్లూరి రాజారెడ్డి, సి.భూమన్న, సంతోశ్‌రెడ్డి, గంగారెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

గోమాతకు అంత్యక్రియలు

బేల: మండలంలోని పాటన్ గ్రామంలోని హనుమాన్ ఆలయ గోమాత బుధవారం అనారోగ్యంతో చనిపోయింది. దీంతో గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య అంతిమ యాత్ర చేపట్టారు.

పరామర్శ

తలమడుగు: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ ముడుపు దామోదర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికాగా.. హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొంది తిరిగి ఆదిలాబాద్ చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ గోడాం నగేశ్ ఆయన నివాసానికి వెళ్లి బుధవారం పరామర్శించారు. వారి వెంట నాయకులు భూమారెడ్డి, చంద్రకాంత్ ఉన్నారు.

సమాచారం

నేడు శ్రీరామ నవమి

నేరడిగొండ: మండల కేంద్రంతో పాటు కుమారి, వడూర్, తేజాపూర్, బుగ్గారం, తర్నం, కుప్టి గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం శోభాయాత్ర చేపట్టి, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు.

రేపు ఆలయ వార్షికోత్సవం

నేరడిగొండ: మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ 6వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రజలు తెలిపారు. ఆలయం వద్ద పూజ కార్యక్రమాలు ఉంటాయని, భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.